## క్లుప్తంగా

### పలువురికి ఎమ్మెల్యే ఆర్థిక సాయం



తాడేపల్లిరూరల్: డోలాస్‌నగర్‌లో మెరుగు పాల హాశీష్ స్కేటింగ్ క్రీడలో ఇప్పటికే 12 సార్లు ప్రథమ బహుమతి గెలుపొందాడు. హాశీష్‌కు స్కేటింగ్ షూ పావడంతో నూతన షూ కొనుగోలుకు ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణా రెడ్డి అందించిన రూ.20 వేల ఆర్థిక సాయాన్ని ఆదివారం వైఎస్సార్ సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఈదులమూడి డేవిడ్‌రాజు, పార్టీ తాడేపల్లి పట్టణ కన్వీనర్ బుర్రముక్కు వేణుగోపాల స్వామిరెడ్డితో కలసి అందజేశారు. ఎంటీఎంసీ పరిధిలోని తాడేపల్లిలో పారిశుద్ధ్య కార్మికుడుగా పనిచేస్తున్న పారేటి ప్రసాద్ ఇటీవల కాలికి గాయమై పనులకు వెళ్లలేక ఇంట్లోనే ఎమ్మెల్యే అందించిన రూ.10 వేల సహాయాన్ని అందించారు. దుగ్గిరాల ఎస్సీ కాలనీకి చెందినఆనంద్ ఇటీవల మృతి చెందిన విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే అందించిన రూ.15 వేల సాయాన్ని కనపర్తి సలోమి ఆదివారం అందజేశారు.

### పోతురాజు పోలేరమ్మ ఆలయం విగ్రహ ప్రతిష్ట నేడు



వడ్డమాను(తాడికొండ): తుళ్లూరు మండలం వడ్డమాను గ్రామంలో పోతురాజు, పోలేరమ్మ ఆలయ విగ్రహ ప్రతిష్టా మహోత్సవం వైభవంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేసినట్లు నిర్వాహకులు తెలిపారు. ఉదయం 7.40 గంటలకు నిర్వహించనున్న ఈ ప్రతిష్టా మహోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా ఆదివారం ఆలయంలో వేదపండితులు రాంబాబు శర్మ ఆధ్వర్యంలో ప్రత్యేక హోమం నిర్వహించారు.

### చెరువు మట్టి తరలింపులో అవకతవకలు

అక్రమాలకు పాల్పడిన వారిని హెచ్చరించిన ఎమ్మెల్యే ఆర్కే



తాడేపల్లిరూరల్: కార్పొరేషన్‌కు చెందిన మట్టిని ఉండవల్లి అమరావతి కరకట్ట వెంబడి ఓ ప్రైవేటు స్థలంలో డంపింగ్ చేసినట్లు ఎమ్మెల్యే ఆర్కే దృష్టికి స్థానికులు ఆదివారం తీసుకెళ్లారు. దీనిపై వెంటనే విచారణ చేసిమట్టి అక్రమ తవ్వకాలకు పాల్పడిన వారిపై చర్యలు తీసుకోవాలని అధికారులకు ఎమ్మెల్యే సూచించారు. స్పందించిన ఏఈ కిషోర్ విచారణ చేపట్టారు. ఆయన మాట్లాడుతూ ఉండవల్లి చిన్న డొంకలో బీటీ రోడ్ నిర్మాణం చేసేందుకు గ్రావెల్ ఫిల్లింగ్ చేపట్టామని, ఈ గ్రావెల్ అన్ని అనుమతులతో నిడమర్రు చెరువు నుంచి తవ్వుతున్నామని, ఇక్కడ గ్రావెల్ తోలేందుకు సదరు కాంట్రాక్టర్ 8 లారీలను ఉపయోగించారని డొంకలో తోలవలసిన మట్టి ఉండవల్లి అమరావతి కరకట్ట వెంబడి ఒక ర్యాంప్‌లో తోలినట్లు గుర్తించామని అన్నారు. ప్రస్తుతం ఈ అక్రమ తోలకంపై విచారణ చేస్తున్నామని, కరకట్ట వెంబడి సీసీ కెమెరాలను పరిశీలించి అక్రమ తోలకానికి పాల్పడ్డ లారీలపై, డ్రైవర్లపై దానికి సహకరించిన వారిపై కేసు నమోదు చేస్తామని చెప్పారు.

### చాకలి ఐలమ్మ అపర కర్మశాల ప్రారంభం



తెనాలి: పట్టణంలోని రజక పేటలో నూతనంగా నిర్మించిన చాకలి ఐలమ్మ అపర కర్మశాల ప్రారంభోత్సవం ఆదివారం జరిగింది. మునిపల్లి ప్రసాద్ ఆధ్వర్యంలో పట్టణ ప్రముఖులు అక్కల శ్రీరామ్ ప్రారంభించారు. క్లోపల్లి ఆంజనేయులు, కాకర్ల అశోక్‌బాబు, మంగళగిరి–తాడేపల్లి మున్సిపాలిటీ అసిస్టెంట్ కమిషనర్ వల్లూరి లక్ష్మీపతిరావు, పోతార్లంక శివ నాగమల్లేశ్వరరావు, నెప్పల్లి రాంబాబు, బేతపూడి హిమాచలరావు, నిడుబ్రోలు సుబ్రహ్మణ్యం, కొత్తపల్లి కోటేశ్వరరావు, ఈపినగళ్ల శంకర్, చాట్రగడ్డ ఆంజనేయులు, ఉప్పలపాటి సాయికృష్ణ, రజకవర్గానికి చెందిన పెద్దలు, బేతపూడి సాంబశివరావు పాల్గొన్నారు.

# పంటపొలాల్లో మరో బీటీ రోడ్ నిర్మాణం

- రూ. 3కోట్ల 95 లక్షలు వ్యయం
- ఆనందం వ్యక్తం చేస్తున్న మెల్లెంపూడి, నూతక్కి రైతులు

తాడేపల్లిరూరల్: నగరపాలక సంస్థ పరిధిలోని రైతుల రాకపోకల కోసం ఎంటీఎంసీ అధికారులు ఎమ్మెల్యే ఆర్కే సూచనల మేరకు బీటీ రోడ్ నిర్మాణాన్ని ఆదివారం చేపట్టారు. మంగళగిరి రూరల్, తాడేపల్లి రూరల్ ప్రాంతలను కలుపుతూ పంటపొలాల్లో నుంచి వున్న 2.8 కిలోమీటర్ల రోడ్డును 4 మీటర్ల వెడల్పున 3.5 కోట్లు కేటాయించి రోడ్డు నిర్మాణం చేపట్టారు. మెల్లెంపూడి నుంచి రేవేంద్రపాడు బకింగ్‌హామ్ కెనాల్ వరకు 800 మీటర్ల పొడవున 4 మీటర్ల వెడల్పున 90 లక్షల వ్యయంతో మరో నూతన బీటీ రోడ్ నిర్మాణాన్ని చేపట్టారు. గతంలో నూతక్కి, మెల్లెంపూడి వరకు రోడ్ ఉండగా గత ప్రభుత్వ హయాంలో అక్రమంగా తరలించే ఇసుక ట్రాక్టర్లు, లారీల వల్ల మోకాళ్లలోతు గోతులు పడ్డాయి. సదరు రోడ్డు మరమ్మతుల విషయమై మెల్లెంపూడి, నూతక్కి రైతులు ఎమ్మెల్యే ఆర్కేకు వినతి పత్రం అందజేశారు. స్పందించిన ఆయన కార్పొరేషన్ ప్రత్యేక నిధుల నుంచి రూ.3.95 కోట్లు వెచ్చించి ఈ రోడ్డు నిర్మాణ పనులు చేపట్టారు. ఈ రహదారి నిర్మించడం వల్ల నూతక్కి, మెల్లెంపూడి, దుగ్గిరాల మండల పరిధిలోని పలు గ్రామాల నుంచి విజయవాడ మార్కెట్‌కు వ్యవసాయ ఉత్పత్తులను తరలించేందుకు అనువుగా ఉంటుందని పలువురు రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.



మెల్లెంపూడి నుంచి నూతక్కి వరకు నిర్మిస్తున్న బీటీ రోడ్డు

### అన్నదాతల కష్టాన్ని ఎమ్మెల్యే ఆర్కే గుర్తించారు



అన్నదాతల కష్టాల గురించి తెలిసిన ఎమ్మెల్యే ఆర్కే పంటపొలాల్లో పాడైపోయిన రోడ్డు స్థానంలో కొత్తరోడ్డు నిర్మాణం చేపట్టారు. నూతక్కి, దుగ్గిరాల మండలంలోని పలు ప్రాంతాలకు చెందిన రైతులు, చిన్నచిన్న వ్యాపారులు పంటలను కొనుగోలు చేసి ద్విచక్ర వాహనాల్లో, ఆటోలలో మార్కెట్‌కు తరలించి అమ్ముకుంటారు. రహదారి సరిగ్గా లేకపోవడంతో రాకపోకలకు తీవ్ర ఇబ్బందిగా ఉండేది. ఎమ్మెల్యే ఆర్కే కృషితో రోడ్ నిర్మాణ పనులు శరవేగంగా జరుగుతున్నాయి.

– పఠాన్ షహీర్ ఖాన్

### ప్రతి డొంక రోడ్డూ బాగుపడింది



మంగళగిరి నియోజకవర్గ పరిధిలోని రైతులు పంటపొలాల్లోకి వెళ్లేందుకు వినియోగించే ప్రతి డొంకరోడ్డు బాగుపడ్డాయి. గతంలో వర్షం వస్తే మోకాళ్లలోతు బురదలో పంటపొలాలకు నడుచుకుంటూ వెళ్లాల్సి వచ్చేది. ఇప్పుడు నేరుగా పంటపొలాల వద్దకు సైకిళ్లు, బండ్లు, ఆటోలు వేసుకుని వెళ్తున్నాము. ఈ డొంక రోడ్ల నిర్మాణాల వల్ల రవాణా ఖర్చులు, కూలీల ఖర్చులు తగ్గాయి. ఈ బిటి రోడ్ నిర్మాణం వల్ల 500 హెక్టార్ల రైతులకు ఎంతో మేలు కలుగుతుంది.

– పి.శివరామిరెడ్డి

### రోడ్డు నిర్మాణంతో ఆనందం



రైతులు పంటపొలాలకు వెళ్లేందుకు కూడా రోడ్లు అవసరమని గుర్తించి మొట్టమొదటి ఎమ్మెల్యే ఆర్కేనే. ఇక ఎప్పటికీ నిర్మాణం కావని అనుకున్న మెల్లెంపూడి, నూతక్కి రహదారికి మరమ్మతులు నిర్వహించి నిర్మాణ పనులు చేపట్టారు. మెల్లెంపూడి నుంచి రేవేంద్రపాడు కట్ట వరకు కూడా మరో కొత్త రోడ్డు వేసి ఎమ్మెల్యే రైతు బాంధవుడు అనిపించుకున్నారు.

– జయరావు

## అమిత్‌షా పర్యటనను వ్యతిరేకిస్తూ వామపక్షాల నిరసన



అమిత్‌షా రాష్ట్ర పర్యటను నిరసిస్తూ ర్యాలీ నిర్వహిస్తున్న సీపీఎం నాయకులు

తాడేపల్లిరూరల్: అమిత్‌షా విశాఖ పర్యటనను నిరసిస్తూ వామపక్షాలు ఆదివారం నిరసన ర్యాలీ నిర్వహించాయి. సీపీఎం, సీపీఐ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో సీపీఎం గుంటూరు జిల్లా నాయకుడు ఎం.రవి మాట్లాడుతూ ఇచ్చిన హామీలు అమలు చేయకుండా కేంద్రం ఏపీకి తీవ్ర అన్యాయం చేసినందని విమర్శించారు. విశాఖ ఉక్కును కారుచౌకగా కార్పొరేట్ శక్తులకు అమ్మివేసేందుకు యత్నిస్తోందని ఆరోపించారు. ఆంధ్రప్రదేశ్ ప్రజలకు అన్యాయం చేసిన కేంద్రమంత్రి అమిత్‌షాకు ఆంధ్రాలో పర్యటించే అర్హత లేదని చెప్పారు. ప్రజలపై మోయలేని భారాలను మోపుతున్న బీజేపీని త్వరలో ప్రజలు ఇంటికి పంపిస్తారని హెచ్చరించారు. కార్యక్రమంలో సీపీఎం రాజధాని డివిజన్ కమిటీ నాయకులు వల్లభాపురం వెంకటేశ్వరరావు, డివిజన్ నాయకులు ఈమని రామారావు, సిహెచ్.సుందరరావు, ఎస్‌కె. ఎర్రపేరు, జి.సుబ్బారెడ్డి, డి.విజయ్‌బాబు, నీరుడు దుర్గారావు, కంచర్ల శేషయ్య పాల్గొన్నారు.

మంగళగిరిలో....

మంగళగిరిలో సీపీఎం, సీపీఐ ఆధ్వర్యంలో మంగళగిరి బస్టాండ్ సర్కిల్ వద్ద అమిత్‌షా గో బ్యాక్ అంటూ నిరసన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి చిన్న తిరుపతయ్య మాట్లాడుతూ రాష్ట్ర హక్కులను కాలరాస్తూ కేంద్ర మంత్రి రాష్ట్రంలో పర్యటించడం త్రీవంగా ఖండిస్తున్నామన్నారు. అమరావతి రాజధానికి నిధులు ఇవ్వకుండా రాజధానిని విచ్ఛిన్నం చేయడానికి రెండు నాలుకల ధోరణి అవలంబిస్తున్నారని విమర్శించారు. కార్యక్రమంలో సీపీఎం నాయకులు ఎస్ఎస్ చెంగయ్య, జేవీ రాఘవులు, పిల్లలమర్రి బాలకృష్ణ, శివన్నారాయణ, గణేష్ సుందరరావు, సీపీఐ నాయకులు యార్లగడ్డ వెంకటేశ్వరరావు, కంచర్ల కాశయ్య, ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి అన్నవరపు ప్రభాకర్, నాయకులు చిన్ని సత్యనారాయణ, తాడేపల్లి సహాయ కార్యదర్శి తుడిమెళ్ళ వెంకటయ్య, బార్ల శ్రీనివాసరావు, ఉడత శ్రీనివాసరావు పాల్గొన్నారు.

## కొండవీటి వాగులో తూటికాడ తొలగించాలి

పసుపు రైతుల రాష్ట్ర కన్వీనర్ జొన్నా శివశంకర్



తూటాకును తొలగించాలంటూ ర్యాలీ నిర్వహిస్తున్న పసుపు రైతుల రాష్ట్ర కన్వీనర్ జొన్నా శివశంకర్

తాడేపల్లిరూరల్: కొండవీటి వాగులో ఉన్న తూటికాడను తొలగించాలని, కొండవీటి వాగుని ప్రక్షాళన చేయాలని పసుపు రైతుల రాష్ట్ర కన్వీనర్ జొన్నా శివశంకరరావు కోరారు. ఆదివారం ఎంటీఎంసీ పరిధిలోని ఉండవల్లి కొండవీటి వాగును రైతు సంఘం నాయకులతో కలసి పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ కొండవీటి వాగు మొత్తం తూటాకుతో నిండిపోయి ఉందని, నీరు ముందుకు సాగక వెనక్కి తన్ని మంగళగిరి, తుళ్లూరు, తాడేపల్లి మండలంలోని కొన్ని వేల ఎకరాలు ముంపునకు గురయ్యే ప్రమాదం ఉందని అన్నారు. గతంలో సీఆర్‌డీఏ, ఇరిగేషన్ అధికారులు మీన మేషాలు లెక్కించి సకాలంలో స్పందించకపోవడం వలన వేల ఎకరాలు మునిగిపోయి రైతులు తీవ్ర ఇబ్బందులు పడ్డారని గుర్తుచేశారు. కార్యక్రమంలో రాజధాని రైతు సంఘం అధ్యక్షులు ఈశ్వర్‌రెడ్డి, ఉండవల్లి రైతు సంఘం అధ్యక్షులు బక్కిరెడ్డి, వీరాస్వామి, షేక్ ఎర్రబురు కోనపరెడ్డి రమేష్, బుజ్జి, పోతురాజు రెడ్డి, దండమూడి సాంబశివరావు పాల్గొన్నారు.

## సంక్షేమ సంతకాల సీఎం వైఎస్ జగన్



ఎంపీ నందిగం సురేష్‌ను కలసి పుష్పగుచ్ఛం అందజేస్తున్న వినుకొండ రాజారావు తదితరులు

ఉద్దండరాయునిపాలెం(తాడికొండ): సంక్షేమ సంతకాల ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అని, గత ఎన్నికల ముందు ఉద్యోగులకు ఇచ్చిన హామీలు నెరవేర్చడంలో చూపిన చొరవ అమోఘమని బాపట్ల ఎంపీ నందిగం సురేష్ అన్నారు. ఆదివారం తుళ్లూరు మండలం ఉద్దండరాయుని పాలెంలో ఏపీ ప్రభుత్వ ఉద్యోగుల సర్వీస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు వినుకొండ రాజారావు తదితరులు ఎంపీని కలిసి కాంట్రాక్టు ఉద్యోగుల క్రమబద్ధీకరణపై హర్షం వ్యక్తం చేస్తూ పలు సమస్యలు ఆయన దృష్టికి తీసుకెళ్ళారు. ఉద్యోగులకు 12వ పే రివిజన్ కమిషన్ ఏర్పాటు, 10,117 మంది కాంట్రాక్టు ఉద్యోగుల రెగ్యులరైజేషన్, వైద్య విధాన పరిషత్‌ను ప్రభుత్వంలో విలీనం ద్వారా ఉద్యోగులకు 010 పద్దు ద్వారా జీతాలు చెల్లించే విధానం, అన్ని జిల్లా కేంద్రాల్లో 16 శాతం ఇంటి అద్దె అలవెన్సులు పెంపుదల చేయడం ఆనందాయకంగా ఉందన్నారు. ముఖ్యమంత్రి దృష్టికి వచ్చిన సమస్యలను పరిష్కరించారని అందుకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు. మరికొన్ని ఉద్యోగుల సమస్యలను పరిష్కారానికి పెద్దల దృష్టికి తీసుకెళ్లాలని ఎంపీ నందిగం సురేష్‌ను కోరారు. స్పందించిన ఎంపీ నందిగం సురేష్ త్వరలోనే ప్రభుత్వ పెద్దల దృష్టికి సమస్యలు తీసుకెళతానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో ఉద్యోగులు ప్రకాష్, శ్రీనివాసరావు, ప్రసాద్ పాల్గొన్నారు.

## హోరాహోరీగా వైఎస్సార్ స్మారక క్రికెట్ టోర్నీ

కొల్లూరు: వైఎస్ఆర్ స్మారక క్రికెట్ టోర్నమెంట్ హోరాహోరీగా సాగుతోంది. కొల్లూరు బాలుర, బాలికల ఉన్నత పాఠశాలల క్రీడా మైదానంలో జరిగిన పోటీల్లో ఆదివారం పలు జట్లు తలపడ్డాయి. జిల్లా వైఎస్సార్ సీపీ యువజన విభాగం అధ్యక్షుడు మేరుగ చందన్‌నాగ్ నేతృత్వంలో టోర్నమెంట్ జరుగుతోంది. మూడో రౌండ్‌లో చిలుమూరు జట్టు పెసర్లంకపై గెలుపొందగా, జువ్వలపాలెంపై దోనేపూడి టీం విజయాన్ని దక్కించుకుంది. ఆవులవారి పా లెం జట్టుపై వలివేరు వీసీబీ యూత్ జట్టు గెలుపొందింది. రెండో రౌండ్‌లో కొల్లూరు జట్టు వెల్లటూరు జట్టుపై గెలుపొంది మూడో రౌండ్‌కు అర్హత సాధించినట్లు నిర్వాహకులు తెలిపారు. క్రీడాకారులకు మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ షీల్డ్‌లను నిర్వాహకులు అందజేశారు.

### నేడు మహంకాళీ అమ్మవారి గోపురానికి శంకుస్థాపన

తాడేపల్లిరూరల్: దుగ్గిరాల మండల పరిధిలోని కంఠంరాజు కొండూరులోని మహంకాళీ అమ్మవారి దేవస్థానం రాజగోపురం నిర్మాణం కోసం సోమవారం శంకుస్థాపన చేయనున్నట్లు ఆలయ కార్యనిర్వహణాధికారి డీసీహెచ్ వెంకటరెడ్డి ఆదివారం తెలిపారు. ఐదు అంతస్తులతో రాజగోపుర నిర్మాణం చేపట్టినట్లు వివరించారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీ మురుగుడు హనుమంతరావు, ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డి హాజరవుతారని చెప్పారు.

### కార్మెల్‌మాతకు పూజలు

ఫిరంగిపురం: కార్మెల్ కొండపై కొలువై ఉన్న కార్మెల్‌మాతను దర్శించుకునేందుకు ఆదివారం పెద్ద ఎత్తున భక్తులు తరలివచ్చారు. ధర్మవరం, కడప, గిద్దలూరు, వెంకటాయపాలెం ప్రాంతాల నుంచి వచ్చి కొండను ఎక్కి తలనీలాలు సమర్పించి, కొవ్వొత్తులు వెలిగించి, కొబ్బరికాయలు కొట్టి మొక్కులు చెల్లించుకున్నారు. కొండదిగువ భాగంలోని బాల ఏసుదేవాలయంలో నిర్వహించే దివ్య పూజా బలిలో పాల్గొన్నారు.

### నేత్ర వైద్యశిబిరం

తాడేపల్లిరూరల్: మంగళగిరి పట్టణ పరిధిలోని రామనాథం చినకోటయ్య శివపార్వతమ్మ వృద్ధుల సేవాశ్రమంలో ఆదివారం ఉచిత నేత్ర పరీక్ష శిబిరాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బీజేపీ అసెంబ్లీ నియోజకవర్గ కన్వీనర్ పంచుమర్తి ప్రసాద్ పాల్గొన్నారు. ఆశ్రమ అధ్యక్షులు రామనాథం వెంకటేశ్వరరావు మాట్లాడుతూ అందరికీ వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన 50 మందికి ఉచితంగా కళ్లజోళ్లు అందజేశామని తెలిపారు. కార్యక్రమంలో పిరమిడ్ స్పిరిచ్యువల్ సొసైటీ ధ్యాన ప్రచారకుడు దీపాల సాంబశివరావు, బీజేపీ మంగళగిరి పట్టణ ఉపాధ్యక్షులు పొన్నం శ్రీనివాసరావు పాల్గొన్నారు.

### వైఎస్సార్ సీపీతోనే ముస్లిం మైనార్టీలకు మేలు



షేక్ సుభాని

తాడేపల్లిరూరల్: ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి నాయకత్వంలోనే ముస్లిం మైనార్టీలకు న్యాయం జరుగుతోందని వైఎస్సార్ సీపీ మైనార్టీ విభాగం గుంటూరు జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ సుభాని అన్నారు. ఆదివారం దుగ్గిరాల ముర్తుజా నగర్‌లో విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్రంలోని గన్నవరం విమానాశ్రయం నుంచే హజ్‌యాత్రకు వెళ్లే విధంగా ముస్లిల కలను ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నెరవేర్చారని అన్నారు. టికెట్ ధర పెరగడం వల్ల హజ్ యాత్రికులపై అదనపు భారం పడకుండా ఒక్కరోజులోనే ప్రత్యేక జీఓ ద్వారా వారి ఖాతాల్లో నగదు జమ చేశారని ఆయన అన్నారు. సమావేశంలో మైనార్టీ నాయకులు షేక్ సుభాని, షేక్ హుసేన్, పఠాన్ మస్తాన్ వలీ పాల్గొన్నారు.

### రేషన్ బియ్యం తరలిస్తున్న ఆటో సీజ్

తాడేపల్లిరూరల్: రేషన్ బియ్యం తరలిస్తున్న ఆటోను ఆదివారం సీజ్ చేశారు. ఎస్ఐ రమేష్ తెలిపిన వివరాలు.. టాటా ఎస్ ఆటోలో 105 మూటల్లో 5 క్వింటాళ్ల 250 కేజీల రేషన్ బియ్యాన్ని అక్రమంగా తరలిస్తున్నారు. ఎస్‌బీ ఇచ్చిన సమాచారం మేరకు ఆటోను సీజ్‌చేసి ఆటో నడుపుతున్న ఎన్‌టీఆర్ కట్టకు చెందిన చిట్టిబోతుల జోజిబాబుపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

# విద్యార్థుల్లో సృజనాత్మకతకు పదును



తాడేపల్లిలో పుస్తకాలు బహూకరిస్తున్న జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ కార్యదర్శి సాంబశివరావు



బహుమతులు అందుకున్న విద్యార్థులతో గ్రంథాలయాధికారి సత్యశిరీష, ఉపాధ్యాయులు



తాడికొండ గ్రంథాలయంలో మాట్లాడుతున్న గ్రంథాలయాధికారి శ్రీనివాసరావు

- గ్రంథాలయ సంస్థ చైర్మన్ బత్తుల దేవానంద్
- ముసిగిన వేసవి విజ్ఞాన శిబిరం

తాడేపల్లిరూరల్: విద్యార్థుల్లో సృజన పెంపొందించే ఉద్దేశంతో వేసవి శిక్షణ శిబిరాలు నిర్వహించినట్లు గ్రంథాలయ సంస్థ చైర్మన్ బత్తుల దేవానంద్ అన్నారు. మంగళగిరి శాఖా గ్రంథాలయంలో ఆదివారం లైబ్రేరియన్ ఎస్.ఆరోగ్యం అధ్యక్షతన ఆదివారం వేసవి విజ్ఞాన శిబిరం ముగింపు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి విద్యకు పెద్దపీట వేసి నాడు– నేడు కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వ పాఠశాలలను అభివృద్ధి చేశారని అన్నారు. విద్యార్థులు వేసవి సెలవుల్లో తప్పని సరిగా గ్రంథాలయాలకు వెళ్లి పుస్తకాలను పఠనం చేయాలని అన్నారు. అనంతరం వివిధ పోటీలలో గెలుపొందిన వారికి బహుమతి ప్రదానం చేశారు. కార్యక్రమంలో గుంటూరు జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి సిహెచ్.దీక్షితులు, డీఎస్ శర్మ, మాదాసు భాగ్యరావు, సీకే జూనియర్ కళాశాల విశ్రాంత ప్రిన్సిపాల్ ఎం.విజయ మోహన్‌రావు, పి.రాజశేఖర్, దుర్గాప్రసాద్, నాగకుమారి, నవీన్ పాల్గొన్నారు.

నూతక్కిలో....

ఎంటీఎంసీ పరిధిలోని నూతక్కిలో వేసవి విజ్ఞాన శిబిరం ముగింపు సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వీఆర్‌ఏ టి.శ్రీనివాసరావు అధ్యక్షత వహించారు. గ్రంథపాలకుడు ఎస్. నరసింహారావు మాట్లాడుతూ మే 5వ తేదీ నుండి జూన్ 11వ తేదీ వరకు నిర్వహించిన వేసవివిజ్ఞాన శిబిరంలో విద్యార్థినీ విద్యార్థులు డ్రాయింగ్, రీడింగ్, ఆంగ్లంలో కథలు చెప్పడం మొదలైనవి నేర్చుకున్నారని తెలిపారు. అనంతరం వేసవి విజ్ఞాన శిబిరంలో శిక్షణ పొందిన వారికి బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో జొన్నల బ్రహ్మానందరెడ్డి, జొన్నల శివరామిరెడ్డి పాల్గొన్నారు.

తాడేపల్లిలో..

గ్రంథాలయాలు జ్ఞాన భాండాగారాలని జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ కార్యదర్శి పి.సాంబశివరావు అన్నారు. ఆదివారం తాడేపల్లిలోని శాఖా కార్యాలయంలో వేసవి విజ్ఞాన శిబిరం ముగింపు కార్యక్రమం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ విద్యార్థులు ప్రతి ఒక్కరూ గ్రంథాలయానికి ప్రతిరోజు వచ్చి తమ జ్ఞానాన్ని పెంపొందించుకోవాలని అన్నారు. వేసవి విజ్ఞాన శిబిరంలో వివిధ పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతి ప్రదానం చేశారు. కార్యక్రమంలో గ్రంథాలయ అధికారి షేక్ నాగూర్ బాషా, 30 మంది విద్యార్థులు పాల్గొన్నారు.

ముగిసిన వేసవి శిక్షణ శిబిరం

ఫిరంగిపురం: మండల కేంద్రంలోని గాలిబాలి శాఖా గ్రంథాలయంలో వేసవి శిక్షణ శిబిరం ఆదివారం ముగిసింది. గత నెల 8 నుంచి శిక్షణ శిబిరం నిర్వహిస్తున్నారు. చేతిరాత, బొమ్మల తయారీ, స్కిట్స్, సైన్సు ప్రాజెక్టులు, కథలు చెప్పడం, పఠనం, ఆటలు, పాటలు, విహార యాత్ర, మ్యూజియాలు సందర్శించడం వంటి ఎన్నో కార్యక్రమాలు నిర్వహించారు. 175 మంది వరకు విద్యార్థులు శిక్షణలో పాల్గొన్నారు. అనంతరం శిక్షణకు క్రమం తప్పకుండా వచ్చిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఫ్రాన్సిస్, జి.సుందరం, షేక్ జున్ను, చాందినీ, అనిల్‌కుమార్, దీవి కృష్ణమూర్తి పాల్గొన్నారు.

విద్యార్థులకు బహుమతులు పంపిణీ

తాడికొండ: సమాజమనే నావకు దిక్సూచి పుస్తకమేనని ప్రతి ఒక్కరూ పుస్తక పఠనాన్ని అలవర్చుకోవాలని తాడికొండ గ్రంథాలయాధికారి జి.శ్రీనివాసరావు, తుళ్ళూరు గ్రంథాలయాధికారి టి.గిరిధర్ కుమార్ అన్నారు. వేసవి విజ్ఞాన శిబిరం ముగింపు సభలు ఆయా శాఖా గ్రంథాలయాల్లో ఆదివారం నిర్వహించారు. తాడికొండ శాఖా గ్రంథాలయం, మహిళా గ్రంథాలయం, తుళ్ళూరు శాఖా గ్రంథాలయాల్లో విద్యార్థులకు బహుమతులు పంపిణీ చేశారు. ఆయా కార్యక్రమాల్లో రైతు సంఘం నాయకులు చింతల భాస్కరరావు, తుళ్లూరు మండలం ఉపాధ్యాయుడు రమేష్, జె.సుబ్బారెడ్డి, ఎస్.సుబ్బారావు, డి.రమేష్, కె.శ్రీనివాస్, ఎ.నాగ మల్లేశ్వరి పాల్గొన్నారు.

తెనాలిరూరల్: సంగం జాగర్లమూడి గ్రంథాలయంలో నిర్వహిస్తున్న వేసవి విజ్ఞాన శిబిరం ఆదివారంతో ముగిసింది. గ్రంథాలయాధికారి జమ్ముల వెంకటేశ్వరరావు అధ్యక్షతన జరిగిన ము గింపు కార్యక్రమంలో పాల ఉత్పత్తిదారుల సంఘం అధ్యక్షుడు జాగమోతు రామారావు, ఉపాధ్యాయుడు డి. విశ్వనాథన్ ముఖ్య అతిథులుగా వివిధ పోటీల్లో విజేతలకు బహుమతులు అందజేశారు. ఆవుల కృష్ణ, మందాల గోవర్ధన్‌రెడ్డి పాల్గొన్నారు.